

## మీరు నడిపితే సంఘం...

# మేము నడిపితే బ్రోతల్ హౌసా...?

**మాజీ సంఘం నాయకుల అనుచిత వ్యాక్యలను నిరసిస్తూ టీఎన్జీఓ ఉద్యోగుల నల్లబ్యాడ్జీలతో నిరసన**

**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్ ప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగులు దేవాలయంగా భావించే యూనియన్ కార్యాలయాన్ని బ్రోతల్ హౌస్ గా పోల్చడం సంఘం మాజీ నాయకుల దిగజారుడు తనానికి నిదర్శనమని టిఎన్జీఓ సంఘం అధ్యక్షులు షేక్ అఫ్జల్ హసన్ కార్యదర్శి ఆర్ వీ ఎస్ సాగర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఎన్జీఓ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ అఫ్జల్ హసన్, ఆర్.వి.ఎస్. సాగర్‌ల పిలుపు మేరకు ఉద్యోగులు తాలూకా, ఫోరం యూనిట్‌ల అధ్యక్ష, కార్యదర్శుల ఆధ్వర్యంలో మంగళవారం లంచ్ అవర్లో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఐడిఓసి బిల్డింగ్‌లో జరిగిన నిరసన కార్యక్రమంలో మహిళ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శాబాను జ్యోతి, స్వప్న లతో కలిసి అఫ్జల్ హసన్, సాగర్ లు మాట్లాడారు. గత మాజీ సంఘం నాయకులు విచక్షణ కోల్పోయి మహిళా ఉద్యోగులను అసభ్య పదజాలంతో చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. మాజీ నాయకులు కొణిదల శ్రీను (బుల్లేట్), పొట్టపింజర రామయ్య, గంగవరపు బాలకృష్ణ, గుంటుపల్లి శ్రీను, జమ్మి జయపాల్, ఆంజనేయులు, శ్రీధర్ సింగ్, పూసపాటి శ్రీను, దుర్గాప్రసాద్, లలిత కుమారి, ఏపూరి రవిచంద్ర, టీ వెంకట్రావు, భరత్ రెడ్డి, చేసిన అనుచిత వ్యాఖ్యలకు బే షరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తోటి మహిళ ఉద్యోగుల్లో సోదరి భావాన్ని చూపాల్సిన నాయకులు బ్రోతల్ అని వ్యాఖ్యానించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఉద్యోగులను బ్రోతల్ అని మాట్లాడటం సమాజానికి సిగ్గుచేటని తెలిపారు. సహచర ఉద్యోగులను బ్రోతల్ అని వ్యాఖ్యానించిన నాయకులు భవిష్యత్తులో తల ఎత్తుకుని ఎలా తిరుగుతారని అన్నారు. మీరు సంఘాలకు నాయకత్వం వహించిన వారే కదా..! ఇటువంటి వ్యాఖ్యలు మీకు సమంజసమేనా అని అఫ్జల్ హసన్ ప్రశ్నించారు. అధికారం కోసం అచ్చోసిన ఆంబోతుల్లా టీఎన్జీఓ యూనియన్ కార్యాలయంపై దాడి చేయడమే కాకుండా మహిళ ఉద్యోగులను, నాయకులను అసభ్య పదజాలంతో దూషించడం మీ పతనానికి నాంది అని విమర్శించారు. సంఘాన్ని చేజిక్కించుకోవాలనుకునే వాళ్ళు, తిరిగి నాయకత్వం వహించలనుకునే వారు ఉద్యోగుల పట్ల వ్యవహరించే పద్ధతి ఇదేనని అన్నారు. మహిళ ఉద్యోగుల ఆత్మ గౌరవం దెబ్బ తినేలా లేనిపోని ఆరోపణలు చేస్తూ వారిని మానసిక క్షోభకు మాజీ సంఘ నాయకులు గురిచేస్తున్నారని ఆరోపించారు. మహిళ గౌరవాన్ని, మిగతా 2లో..

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
బుధవారం 24, జనవరి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ఖమ్మం నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

**అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల ఆదేశం**



**ఖమ్మం కార్పొరేషన్, కెరటం న్యూస్:** ఖమ్మం నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం నగర పాలక సంస్థ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో, నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి తో కలిసి, అధికారులతో నగర అభివృద్ధి పై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం నగరాన్ని సానిటేషన్, ప్లానింగ్, టౌన్ ప్లానింగ్ తదితర అన్ని విభాగాల్లో మోడల్ గా వుండేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం నగర జనాభా 4 లక్షల 23 వేలకు చేరుకున్నట్లు, 69.50 ఎంఎల్డి త్రాగునీటి సరఫరా చేస్తున్నట్లు, వేసవిలో నగరంలోని ఏ ప్రాంతంలో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పరిశుభ్ర నగరంగా ఖమ్మంకు పేరు రావాలని, ఈ దిశగా కార్పొరేషన్ ప్రతి విభాగ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. పారిశుద్ధ్య సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సంవత్సరం వివిధ గ్రాంట్ల క్రింద రూ. 113 కోట్ల 24 లక్షలతో 574 పనులు చేపట్టినట్లు, ఇందులో 488 పనులు పూర్తి కాగా, 19 పనులు పురోగతిలో, 67 పనులు ఇంకనూ ప్రారంభించలేదని ఆయన తెలిపారు. పూర్తి అయిన పనులకు ఇప్పటి వరకు రూ. 24 కోట్ల 72 లక్షలు చెల్లించినట్లు ఆయన అన్నారు. పురోగతిలో ఉన్న పనుల పూర్తికి చర్యలు వేగం చేయాలన్నారు. సుడా ద్వారా రూ. 45 కోట్ల 7 లక్షలతో 48 పనులు మంజూరుకాగా, 38 పనులు పూర్తి అయినట్లు, రూ. 28 కోట్ల 89 లక్షలు ఖర్చు చేయగా, ఇంకనూ రూ 5 కోట్ల 61 మిగతా 2లో..

## పర్యావరణ అనుమతులు లేవని కోర్టు ఆదేశాలతో ఆగిన సీతమ్మసాగర్ ప్రాజెక్టు పనులకు

# భూ సేకరణ ఎలా చేపడుతారు

**అధికారులను ప్రశ్నించిన రైతులు**

4లో

## ప్రకృతి వ్యవసాయం చేసే గిరిజన

# రైతులను ప్రోత్సహిస్తాం

**భద్రాచలం ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్ ద్విచక్ర వాహనంపై ఎన్ లక్ష్మీపురం గ్రామ సందర్శన**

**కెరటం న్యూస్ జనవరి 23 దుమ్ముగూడెం:** ఏజెన్సీ ప్రాంతాలలో ప్రకృతి వ్యవసాయం చేసే గిరిజన రైతాంగాన్ని ప్రోత్సహిస్తామని ఆ వ్యవసాయానికి అవసరమయ్యే మౌలిక సౌకర్యాలను కల్పిస్తామని భద్రాచలం ఐటిడిఏ పిఓ ప్రతీక్ జైన్ అన్నారు. ప్రకృతి వ్యవసాయం అమలులో భాగంగా సాధ్య సాధ్యాలను పరిశీలించేందుకు ప్రకృతి వ్యవసాయం పద్ధతిని ప్రత్యక్షంగా చూసి ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులతో ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకునేందుకు సింగవరం రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులైన సింగవరం వైట్ నాగారం పొలూరిపేట ఎన్ లక్ష్మీపురం గ్రామాలకు చెందిన సుమారు 100 మంది రైతులను మిగతా 2లో..



## ప్రకృతి వ్యవసాయం చేసే గిరిజన రైతులను ప్రోత్సహిస్తాం



(మొదటిపేజీ తరువాయి..)

మంగళవారం ఆయన కలిసి ముఖాముఖి నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పండించే పంటలు వివరాలను పెట్టుబడి ఖర్చు ఆదాయము దిగుబడి నీటిపారుదల సౌకర్యం త్రీఫేస్ కరెంటు సౌకర్యం తదితర వివరాలను రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు ప్రకృతి వ్యవసాయ పథకం కి అవసరమైన జీవామృతం ఘనా అమృతం తయారీకి అవసరమైన అవసరమైన ముడి సరుకుని పదార్థాలను రైతులకు సరఫరా చేయాలని ప్రాజెక్టు వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు గిరిజన రైతాంగానికి త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు సర్వే చేసి ఆ వివరాలను తనకి సమర్పించాలని దుమ్ముగూడెం విద్యుత్ శాఖ ఏఈ నీ ఆదేశించారు ఈ సందర్భంగా ఆయన ద్విచక్ర వాహనంపై ఎన్ లక్ష్మీపురం గ్రామాన్ని సందర్శించడానికి వెళుతున్న సందర్భంలో మార్గమధ్యలో జూలై ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలతో దెబ్బతిన్న కాజువేని ఆయన పరిశీలించారు అనంతరం ప్రకృతి వ్యవసాయం ద్వారా వరి పంటలు అధిక దిగుబడి సాధించిన ఆ గ్రామానికి చెందిన గిరిజన రైతు ముద్రం సత్తిబాబు ఇంటికి వెళ్లి ప్రకృతి వ్యవసాయంలో అధిక దిగుబడులు పొందిన పద్ధతులను ఆయనను అడిగి తెలుసుకున్నారు ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు పొందడానికి గిరిజన రైతులను ఐటిడిఏ ప్రోత్సహిస్తుందని అన్నారు ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటుపై దృష్టి పెడుతున్నామని ఆ రైతుకు తెలిపారు ఆయన పర్యటనలో ప్రాజెక్టు వ్యవసాయ అధికారి ఉదయ భాస్కర్ దుమ్ముగూడెం మండల విద్యుత్ శాఖ ఏఈ మోహన్ రెడ్డి సింగవరం ఎఫ్ పి ఓ అధ్యక్షులు సీతయ్య పి ఆర్ పి లు బౌ అండ్ ఆరో స్వచ్ఛంద సంస్థ సెక్రటరీ మణికంఠ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఆత్కూరు గ్రామ అభివృద్ధికి కృషి చేద్దాం



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మంగళవారం మధిర మండలం ఆత్కూరు గ్రామంలో గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు బల్లెపోగు సత్యానందం అధ్యక్షతన మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మధిర నియోజకవర్గ అభివృద్ధి లో భాగంగా ఆత్కూరు గ్రామంలో క్లస్టర్ ఇంచార్జ్ మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహిం చటం జరిగింది. ఈ సమావేశంలో దారా బాలరాజు మాట్లాడుతూ ఆత్కూరు గ్రామ అభివృద్ధి ప్రణాళికల గురించి చర్చించటం జరిగింది. గ్రామ పెద్దల ద్వారా ఆత్కూరు గ్రామ అభివృద్ధికై పలు సూచనలు సలహాలు తీసుకొని మల్లు భట్టి విక్రమార్క ద్వారా గ్రామ అభివృద్ధికి బాటలు వేయడం జరుగుతుంది అని అన్నారు. ఈ సమావేశంలో వెలగపూడి వెంకటేశ్వర్లు. మీనుగు వెంకటేశ్వర్లు . అంకె వెంకటేశ్వర్లు. అబ్బూరి పెరుమాళుయ. మీనుగు చైతన్య. వెలగపూడి నాగమల్లేశ్వర రావు. ఉయ్యాల ఫ్రాన్సిస్ కంభంపాటి రవికుమార్. ఖమ్మం పాటి వీరయ్య. బిక్కి రవి. బిక్కీ ప్రభాకర్ రావు. కంభంపాటి నాగయ్య అంకె వేలాద్రి .అంకె నాగ శ్రీనివాసరావు. భైరవ బొట్ల వెంకట రామ నరసయ్య పిక్కిలి పుల్లయ్య కంచ పోగు లాజరు ఖమ్మం పార్టీ ఏసుపాదం పల్లె పోగు బుల్లయ్య మీనుగు నాగయ్య బొల్లెపోగు కిషోర్. పెగళ్లపాటు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# మీరు నడిపితే సంఘం... మేము నడిపితే బ్రోతల్ హౌసా...?

(మొదటిపేజీ తరువాయి..)

ఆత్మవిశ్వాసాన్ని, మర్యాదను పెంచాల్సిన నాయకులు ఇలాంటి ఆరోపణలు చేయడం తగదని అఫ్జల్ హసన్ సూచన చేశారు.

మీకు కుటుంబాలు ఉన్నాయి.అట్టి మహిళలలో మీ అమ్మ,చెల్లి,అక్క, వంటి వారు ఉద్యోగులలో లేరా అని వారిని కూడా అలాగే సంభోదిస్తారా అని అఫ్జల్ హసన్ ప్రశ్నించారు. కొంతమంది నాయకుల పేర్లు చెప్పి, మీరు చేసే రాక్షస క్రీడను ఆయా నాయకులు హర్షిస్తారా ?అని ఇలాంటి వ్యవహారాలతో ఆ నాయకుల గౌరవాన్ని పెంచుతున్నారా, తగ్గిస్తున్నారా అని అన్నారు. గత ప్రభుత్వహయంలో 10 సంవత్సరాల కాలంలో మీరే 8 సంవత్సరాలు టిఎన్జీఓ సంఘానికి నాయకత్వం నడిపారు.ఎనిమిది ఏళ్ళు సంఘాన్ని నడిపే క్రమంలో ఉద్యోగుల నుంచి కోట్ల రూపాయలు కొల్లగొట్టరని అఫ్జల్ హసన్ తెలిపారు. ఎవరైతే మొన్న జరిగిన ప్రెస్ మీట్ లో పాల్గొన్నారో వారు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారా..? నేను చేస్తున్నానని ఆగ్రహం వ్యక్తంచేశారు. మా ఆస్తులు వారికి ఇస్తాము. మరి వారి ఆస్తులు ఇవ్వడానికి సిద్ధమేనని సవాల్ విసిరారు. సొసైటీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ, ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయించిన ప్లాట్లను బినామీ పేర్లతో కొన్నది వాస్తవం కాదని ప్రశ్నించారు. సొసైటీ పక్కనే ఉన్న అసైన్మెంట్, ఎన్ ఎస్ పి భూములను గ్రీన్ బెల్ట్ భూములను ఆక్రమించి అమ్ముకున్నది నిజం కాదా అమాయకులైన ఉద్యోగుల వద్ద నుంచి లక్షలు వసులు చేసింది నిజం కాదా అని ప్రశ్నించయారు. అపార్ట్ మెంట్స్, ప్లాట్ల వ్యాపారం చేస్తూ ప్రెస్ మీట్ లో కూర్చొని, ఎదుటి వారిపై నిందలు వేయడం మీ అవివేకం అన్నారు. వాస్తవాలను నిగ్గు తెలిస్తే,ఎవరు ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు చేస్తున్నారో బయటపడతాయని ఆరోపించారు. ఒక వ్యక్తి ప్రయోజనం కోసం గత 10 ఏళ్లలో మీరు చేసిన అవకతకలు విచారణలో నిరూపితమై చర్యలు చేపట్టే సమయంలో ఇటువంటి అలజడులు సృష్టించి ఉద్యోగులను తప్పుదోవ పట్టించేందుకు మీరు చేస్తున్న డ్రామాని ఉద్యోగులందరు గమనిస్తున్నారని అన్నారు. నిజంగా మీకు ఉద్యోగుల పట్ల చిత్తశుద్ధి ఉండి,సంఘానికి సేవ చేయాలని ఉంటే గడిచిన 8 ఏళ్ళు ఏమి చేశారని అఫ్జల్ హసన్ ప్రశ్నించారు. మేము సంఘంలోకి వచ్చాకా టీఎన్జీఓ శాఖ నే కాకుండా పంచాయతీ రాజ్, ఎన్ఆర్ఈజిఎస్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేశామని అఫ్జల్ హసన్ తెలిపారు. మరీ మీరు నాయకత్వం వహించిన సమయంలో ఒక్క రోజయిన ఉద్యోగులు వారి గోడు చెప్పుకునేందుకు మీ వద్దకు వచ్చారా కనీసం జిల్లా కలెక్టర్ ని కూడా కలువలేని స్థితిలో మీ నాయకత్వం ఉండేదని ఉద్యోగుల బాగగు కొరకు ఏదైనా కార్యక్రమం చేపట్టారని గుర్తు చేశారు. ఈరోజు పురుష ఉద్యోగులతో పాటుగా మహిళలు కూడా అదే సంఖ్యలో ఉన్నారు కాబట్టి వారికి సమాన గౌరవం కల్పించామని అఫ్జల్ హసన్ తెలిపారు. మహిళలను రెండు యూనిట్లలో అధ్యక్షులుగా నియమించి వారిలో ఉత్తేజాన్ని నింపేందుకు బతుకమ్మ, మహిళ దినోత్సవం వంటి కార్యక్రమాలు నిర్వహించి గౌరవించుకున్న ఘనత ఖమ్మం జిల్లా టీఎన్జీఓ సంఘానికి దక్కుతోందని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో పాటుగా, కేంద్ర సంఘ%శీ% తో పాటు జిల్లా అధికారులు ఉద్యోగులతో పాటు ఖమ్మం జిల్లా ప్రజలకు, నాయకులను అడిగితే గత రెండు సంవత్సరాలలో టీ ఎన్ జీ ఓ నాయకత్వం పని చేసిన తీరును గురించి చెబుతారని సూచన చేశారు. పదవుల కాంక్షతో అడ్డదారులు తొక్కుతూ, ప్రభుత్వ శాఖలు తిరుగుతూ ఉద్యోగులను గందరగోళానికి గురిచేస్తున్నారని మండిపడ్డారు. కనీసం ప్రాథమిక సభ్యత్వం లేని వారు, జిల్లాలో ఉద్యోగి కానీ వ్యక్తి ప్రెస్ మీట్ లో మహిళలను కించపర్చడాన్ని తీవ్రంగా ఖండించారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తులపై రాష్ట్ర మహిళ కమిషన్ కు, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ గారికి, సీపీ సునీల్ దత్ గారికి, రాష్ట్ర గవర్నర్ గారికి,సీఎం గారికి పిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇకనైనా మీ అరాచకాలు అదుపు చేసుకుని ప్రజాస్వామ్య పద్దతిలో ఈ ఏడాది డిసెంబర్ 24 వరకు మా పదవి కాలం ఉందనిపదవి కాలం పూర్తవగానే ఎన్నిక నిర్వహిస్తామని తెలిపారు. మీరు నిజంగా ఉద్యోగుల శ్రేయస్సు కోరేవారైతే వారి మద్దత్తు మీకు ఉంటె ఎన్నికల్లో నెగ్గి టీఎన్జీఓ సంఘలో కి రావాలని అప్పుడు మేమె రెడ్ కార్పెట్ వేసి మీకు సంఘాన్ని అప్ప చెబుతామని అన్నారు. సుమారు 45 రోజులుగా యూనియన్ ఆఫీస్ కు తాళం వేయడం వల్ల 100 మంది ఉద్యోగుల ఎస్ఆర్(సర్వీస్ రికార్డు) కార్యాలయంలో నిలిచిపోయాయని అన్నారు.ఉద్యోగులు పెన్షనర్లు తీవ్ర మానసికక్షోభకు గురవుతున్నారని తెలిపారు.దీనిని బట్టి మీకు ఉద్యోగుల పై ఎంత చిత్త శుద్ధి ఉందొ అర్థమవుతుందన్నారు. ఇదే విషయాన్ని జిల్లాలోని ముగ్గురు మంత్రుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు అఫ్జల్ హసన్ చెప్పారు.

ఈ నిరసన కార్యక్రమంలో ఈ నిరసన కార్యక్రమంలో టీఎన్జీఓ ఖమ్మం టౌన్, రఘునాథ పాలెం, ఖమ్మం రూరల్, వైరా, కల్లూరు, మధిర యూనిట్ ల అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, కట్ట నవీన్, సాయి శిరణ్మయి, వెంకట్ రెడ్డి, సువర్జన్ పాల్, జిల్లా భాద్యులు బుద్దా రామకృష్ణ, వై.శ్రీనివాసరావు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి, కార్యదర్శి ఈ స్వప్న, శివ నాగ స్వప్న, నళిని సౌజన్య, సరోజిని, శ్రీలక్మి, అరుణ, వసంత, శాంత కుమారి, రవళి, శ్రావణి, శిరీష, చందాన, ఫాతిమా, హాలిమా, స్వర్ణలత, శశి కుమారి, సునీత, రాధ, పార్వతి, హారిక, రాజేశ్వరి, జేరిన, సుశీల, చందన, నాగజ్యోతి, భూలక్ష్మి, శేషు కుమారి, రచన భాగ్యలత, సూర్యకుమారి, మాధవి లత, హసీనా, జ్యోతి, విజయ లక్మి తో పాటు పలు శాఖల ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఖమ్మం నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

(మొదటిపేజీ తరువాయి..)

లక్షలు చెల్లించాల్సి ఉందన్నారు. పబ్లిక్ హెల్త్ విభాగం ద్వారా ఈ సంవత్సరం డిఎంఎఫ్టి క్రింద రూ. 10 కోట్లు, 15వ ఆర్థిక సంఘం ద్వారా రూ. 2 కోట్లు, 15వ ఆర్థిక సంఘం టైడ్ ద్వారా రూ. 3.70 కోట్లు 13 పనులకు మంజూరు కాగా, 3 పనులు పూర్తి అయినట్లు, 2 పనులు పురోగతిలో ఉండగా, 8 పనులు ఇంకనూ ప్రారంభించలేదని ఆయన అన్నారు. గత 5 సంవత్సరాల్లో ట్యాక్సుల ద్వారా రూ. 110.53 కోట్లు, అద్దెల ద్వారా రూ. 3.78 కోట్లు, ఇంజనీరింగ్ విభాగం ద్వారా రూ. 5.10 కోట్లు, టౌన్ ప్లానింగ్, బిల్డింగ్ అనుమతుల ద్వారా రూ. 92.56 కోట్లు, ట్రేడ్ లైసెన్స్ ల ద్వారా రూ. 3 కోట్లు, పట్టణ ప్రగతి గ్రాంట్లు రూ. 55 కోట్లు, ఇతర గ్రాంట్ల ద్వారా రూ. 122.84 కోట్లు, నీటి పన్ను ద్వారా రూ. 13.01 కోట్లు, మొత్తంగా రూ. 405.82 కోట్ల రెవిన్యూ వచ్చినట్లు ఆయన అన్నారు. 2023-24సంవత్సరానికి రూ. 3984.07 లక్షల పన్ను వసూలు డిమాండ్ ఉండగా, ఇప్పటి వరకు రూ. 1751 లక్షలు వసూలు అయినట్లు, పక్కా ప్రణాళికతో 100 శాతం వసూళ్లు చేయాలన్నారు. 2020 నుండి 2023 వరకు సుడా ద్వారా 1155 అనుమతులు ఇవ్వగా, రూ 3301.84 లక్షలు వసూలు అయినట్లు ఆయన అన్నారు. నగర పాలక సంస్థ లో 385 రెగ్యులర్ పోస్టులకు గాను 229 మంది పనిచేస్తున్నట్లు, 156 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు. 1013 మంది వివిధ విభాగాల్లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పనుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. అవుట్ సోర్సింగ్ సిబ్బందికి నెలకు రూ. 196.35 లక్షలు చెల్లిస్తున్నట్లు మంత్రి అన్నారు.

విలువైన ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాలు, ఆక్రమణకు గురైన స్థలాలు, ఎన్ఎస్పి స్థలాలు ఎక్కడ ఎంత మేర ఉన్నాయి నివేదిక సమర్పించాలని, ఆక్రమనలపై వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ప్రభుత్వ భూములకు పట్టాలు ఇచ్చిన చోట, పట్టాలు పొందిన వారే వుంటున్నారా, లేక అమ్మడం ఇతరత్రా జరిగిందా విచారణ చేసి, చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్ఎస్పీ భూమి ఏ ఏ అవసరాలకు ఎవరెవరికి ఎంత కేటాయించింది నివేదిక సమర్పించాలన్నారు. లకారం, ఖానాపురం, మున్నేరు, ధాంసలాపురంల వద్ద బఫర్ జోన్ డిమార్కు చేసి, నిర్మాణాలు జరగకుండా




పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. రోడ్ల విస్తరణతో నగర సుందరీకరణ అవుతుందని, నగరంలో వచ్చే 25 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఏ ఏ ప్రదేశాల్లో రోడ్ల విస్తరణ ఆవశ్యకత వుందో పరిశీలన చేసి, నివేదిక సమర్పించాలన్నారు. సమీక్షలో సుడా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ కు మార్పులపై చర్చించారు. ఇల్లందు క్రాస్ రోడ్, ముస్తఫానగర్ ప్రాంతాల్లో కమర్షియల్ కేటగిరీలుగా ఉండగా, రెసిడెన్షియల్ కేటగిరీలుగా, ప్రకాష్ నగర్ నుండి ధాంసలాపురం రోడ్, గోళ్లపాడు ఛానల్ అభివృద్ధి, బొక్కలగడ్డ, వెంకటేశ్వర నగర్ ప్రాంతాల్లో మున్నేరు నది నుండి 50 మీటర్ల బఫర్ జోన్ లకు ఆలోచన చేయాలన్నారు. ప్రాజెక్టులకు ప్రణాళికలు చేసి, నివేదిక సమర్పించాలని, రాష్ట్ర, కేంద్రం నుండి నిధులు తెస్తానని, ప్రాజెక్టుల ద్వారా కల్పించే వినోదానికి ట్యాక్స్ వసూలు చేయాలని, ట్యాక్స్ ద్వారా అట్టి ప్రాజెక్టు అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. తల్లిదండ్రుల దయవల్ల మంచి పొజిషన్ వచ్చిందని, ఈ పొజిషన్ లో మనం చేసే కష్టం వల్ల మంచి పేరు రావాలని, మనకు సంతృప్తి కలగాలని ప్రజలకు సౌకర్యాలు మెరుగుడాలని మంత్రి అన్నారు. అధికారులు స్వేచ్ఛ గా, స్వతంత్రంగా, ఒత్తిడి లేకుండా పనిచేయాలని, నిబద్ధతతో నగర అభివృద్ధి, ప్రజలకు సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టి ఖమ్మం నగరానికి మంచిపేరు తేవాలని మంత్రి తెలిపారు.

ఈ సమీక్ష లో ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణ లాల్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నా ప్లాటు ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోండి..

## మంత్రి తుమ్మలకు పాలకుర్తి జ్యోతి వినతి



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్: తెలంగాణ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ను కలిసిన పాలకుర్తి జ్యోతి నా ప్లాటు ఆక్రమించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించుకున్నారు . ఖమ్మం నగరంలో వైరా రోడ్డు మైసమ్మ గుడి పక్కన 2004లో ప్రభుత్వ స్థలం 100 గజాలు నాకు కేటాయించారు . ఆ స్థలంలో దేవుడు సామాగ్రి పూలు కొబ్బరికాయలు అమ్ముకొని జీవనం కొనసాగించేవాళ్ళం రాను రాను మైసమ్మ గుడి డెవలప్ చేసుకుని జీవనం కొనసాగిస్తున్నాను . 2018లో ఇల్లు కట్టుకుంటుంటే కార్పొరేటర్ చావా నారాయణ , బికసాని జస్వంత్ , ఆళ్ల అంజిరెడ్డి నా స్థలంపై కన్నేసి దొంగ పత్రాలు పుట్టించి మా ఇంటి వెనక గోడ కలిపి కట్టుకొని మా స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తే అప్పటినుంచి ఇప్పటివరకు గొడవలు జరుగుతూనే ఉన్నాయి అని అన్నారు . టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి మంత్రి అండ దండలతో మమ్మల్ని పోలీసుల తో బెదిరించి దొంగ పత్రాలు సృష్టించి కబ్జా చేశారని ఆరోపించారు . వారిపై అప్పటినుండి ఇప్పటివరకు పోరాటం చేస్తూనే ఉన్నాను కానీ ఫలితం లేకపోయిందని తెలిపారు . గౌరవనీయులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సమస్యల పట్ల ప్రజా వేదికల ద్వారా ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తారని ఆశించి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని పేర్కొన్నారు . వారు మాకు తగిన న్యాయం చేస్తారని ఆశిస్తున్నాను వారిని కలవగానే మీ సమస్యను పరిష్కారం చేస్తారని హామీ ఇచ్చారు అని అన్నారు . ఈ కార్యక్రమంలో ఎరుకుల సంఘం నాయకులు సుధాకర్ , నరసింహ , వెంకటేశ్వర్లు మరియు తెలంగాణ ఉద్యమకారుడు పాలకుర్తి కృష్ణ పాల్గొన్నారు.

# నేడు ఖమ్మంకు ఎంపీ నామ నాగేశ్వరరావు రాక

## రేపు భద్రాద్రి జిల్లా దిశ కమిటీ సమావేశంలో పాల్గొననున్న ఎంపీ నామ



ఖమ్మం, జనవరి 23, కెరటం న్యూస్: బి.ఆర్.ఎస్ లోక్ సభాపక్ష నాయకులు , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావుబుధవారం నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంపీ క్యాంప్ కార్యాలయం మంగళవా రం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా ఉదయం 9 గంటల నుంచి ఖమ్మం జూబ్లీపురలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు అందుబాటులో ఉంటారు.రేవు జరిగే భద్రాద్రి జిల్లా దిశ కమిటీ సమావేశానికి ఎంపీ నామ గురువారం జరిగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశ కమిటీ సమావేశంలో కమిటీ చైర్మన్ మాలోత్ కవిత తో కలిసి కమిటీ వైస్ చైర్మన్ అయిన ఎంపీ నామ నాగేశ్వరరావు కూడా పాల్గొని, వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు తీరుపై శాఖల వారీగా సమీక్షిస్తారు. ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి నామినేటెడ్ సభ్యులు, ఎంపీపీ లు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఆయా శాఖలకు సంబంధించిన సమగ్ర వివరాలతో సకాలంలో సమావేశానికి హాజరు కావాలని ఎంపీ నామ నాగేశ్వరరావు కోరారు.

# ప్రతిభా విద్యార్థులకు నూతన వస్త్రాల బహుకరణ



మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి: మధిర మండలంలోని మాటూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడలలో, ప్రతిభా పరీక్షలలో చక్కని ప్రతిభను కనపరుస్తున్న చిన్నారులు మేడిశెట్టి మహాలక్ష్మి, శ్రీరాముల ఉపేంద్ర, దోనెపూడి కావ్య, చిలువేరు జయశ్రీ లకు సుమారు 6వేల రూపాయల విలువైన నూతన వస్త్రాలను మధిర తహసీల్ ఆఫీస్ మండల సహాయ గణాంక అధికారి డివి సాయి కుమార్ ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఎఎస్ఒ సాయికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు స్వేచ్ఛాయుత వాతావరణంలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల సంరక్షణలో అన్ని రంగాలలో రాణించే అవకాశం ఉన్నది. కావున అందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరి పాఠశాలలను బలోపేతం చేయవలసిన అవసరం ఉందని సూచించారు. విద్య, క్రీడల్లో రాణించే విద్యార్థులు అరుదుగా ఉంటారు. కావున ఇలాంటి విద్యార్థులకు దాతలు ప్రోత్సాహంతో మరింత రాణించే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి మాట్లాడుతూ మాటూరు నుంచి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నారు. కావున మంచి ఫలితాన్ని సాధిస్తూ పాఠశాలకు గ్రామానికి మండలానికి మంచి పేరు తీసుకుని వస్తున్నారని తెలిపారు. ప్రతిభా విద్యార్థులకు వస్త్ర దానం చేసిన డివి సాయికుమార్ గారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



మధిర, కెరటం న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు టిడిపి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తెలుగు దేశం నాయకులు, కార్యకర్తల నడుమ తెలంగాణ రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కేక్ కట్ చేసి లోకేష్ బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు అందించారు. మధిర పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ రామనాథం మాట్లాడుతూ నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ లో 3200 కి.మీ. యువగళం పేరుతో సుదీర్ఘ పాదయాత్ర నిర్వహించి, ప్రజా సమస్యలు తెలుసుకుంటూ అశేష ప్రజల ఆదరాభిమానాలు పొందటమేగాక, తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం సాధించటానికి కృషి చేస్తున్న యువ కిశోరమని కొనియాడుతూ, ఆయన సంపూర్ణ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చేకూరి శేఖర్ బాబు, ఐటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేమూరి సునీల్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో రానున్న ఎన్నికల్లో టిడిపి అత్యధిక స్థానాలు సాధించటంలో లోకేష్ కీలకమైన పాత్ర పోషించనున్నారని, తండ్రి గారినుండి నాయకత్వ లక్షణాలు పునికి పుచ్చుకున్నారని, భవిష్యత్తులో చంద్రబాబు గారికి అన్నింటా తోడుగా వుంటూ, టిడిపి లో బలమైన నాయకునిగా ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, నారా లోకేష్ బాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర నాయకుడు యలమంచిలి శివ, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి మేడేపల్లి రాణి, మధిర పట్టణ టిడిపి కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, నాయకులు పాశం రామనాథం, నాగులంచ శ్రీనివాసరావు, స్వామి నాయుడు, దైవభక్తిని వెంకట్, మేడా వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి ఉపేంద్ర, చటారి ముసలి, గద్దం రమేష్, మైనీడి జగన్, చావా రాము, గద్దల నరసింహారావు అనుమోలు సతీష్, వాసిరెడ్డి ప్రకాశరావు, అంగడాల పార్వతి, అంగడాల గోపి, వడ్లమూడిసాయి, బెల్లంకొండ రామకోటయ్య, వర్లగడ్డ మాధవరావు, ఏసు, వేల్పుల కొండ, షేక్ జాని,బోణాల ప్రసాద్, గట్టిగుండె భరత్, చట్టు వెంకటేశ్వర్లు, రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం



మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి: అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్నానే సూక్తిని అనుసరించి పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని మువ్వ మురళి అన్నారు. మంగళవారం ఆత్కూరు ఆంజనేయ స్వామి గుడి వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమానికి తమ కుమార్తె జోత్విక మొదటి పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానాన్ని మించిన దానం లేదని అందుకే పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని విరివిగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ రోజుల్లో ఈ కార్యక్రమాలు విరివిగా జరుగుతున్నాయని దానికి కారణం అన్నదానానికి ఉన్న ప్రాముఖ్యత అన్నారు. ప్రతి మంగళవారం ఆత్కూరు గ్రామానికి చెందిన వెలగపూడి హనుమంతరావు మరియు డాలు కృష్ణలు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో రామాలయం చైర్మన్ పల్లబోతుల ప్రసాదరావు, జనం సాక్షి ఆర్సి ఇంచార్జ్ మువ్వా రామకృష్ణ కళ్యాణపురాజా చందు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పులిహోర పంపిణీ



మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి: వాసవీ క్లబ్ వనితా ఆద్వర్యంలో అయోధ్య బాల రాముని ప్రతిష్ట కార్యక్రమం లో భాగంగా ఈ రోజు సాయంత్రం 4:00గంటలకు మధిర పట్టణం రైల్వే స్టేషన్ నందు గల రామాలయం వద్ద పులిహోర ప్రసాదాలు పంపిణీ కార్యక్రమం నకు వాసవీ క్లబ్ సభ్యులు హాజరై విజయవంతం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ సి ఎమ్ ఆర్ ఇంచార్జీ ఇరుకుళ్ళ సురేష్, జోన్ చైర్మన్ గుండా లక్ష్మీ సింధూర, మాజీ వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ రంగా శ్రీను, వనితా ప్రెసిడెంట్ సముద్రాల కళ్యాణి, సెక్రటరీ వేముల లక్ష్మీ, ట్రెజరర్ సముద్రాల రేవతి నాగశ్రీ, గ్రేటర్ ప్రెసిడెంట్ చల్లా సత్యనారాయణ, సెక్రెటరీ వేముల నవీన్, యూత్ ప్రెసిడెంట్ చెడే అయ్యప్ప , సెక్రటరీ చిన్నం ధరణి, ట్రెజరర్ పసుమర్తి రఘు రామ్, చెడే సీత రాములు,లు పాల్గొన్నారు. వనితా క్లబ్ సెక్రెటరీ వేముల లక్ష్మి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి



రఘునాథ పాలెం, కెరటం న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ప్రజల్లో ఎంతో ఉత్సాహాన్ని, ఆనందాన్ని, స్వేచ్ఛ వచ్చినట్లు అనిపించింది. ఎన్నికల ముందు కెసిఆర్ కాలనీ, గ్రీన్ కాలనీలకు రోడ్ల సమస్య ఉందని అక్కడివారు పదేపదే చెప్పడం, కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే తుమ్మల నాగేశ్వరరావు రోడ్ల సమస్యలను తీర్చుతామని చెప్పడం, అన్నట్టుగానే వ్యవసాయ, చేనేత, శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు నరేగా నిధుల ద్వారా రోడ్డు వేయాలని సూచించినట్టు తెలుస్తుంది. మంగళవారం గ్రీన్ కాలనీ, కెసిఆర్ కాలనీలలో రోడ్లు ఎన్ని మీటర్ల వెయ్యాలి, పొడవు వెడల్పు ఎంతెంత ఉన్నాయని ప్రాథమిక నివేదిక కోసం రోడ్లను కొలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మందా బుచ్చిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపూడి రామారావు, తాతా రఘురాం, రెంటల ప్రసాద్, ఎస్ కే హసేన్, గ్రామపంచాయతీ సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

## నేతాజీ జయంతి వేడుకలు



మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి: మధిర స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ...నేతాజీ సుభాష్ చంద్రబోస్ జనవరి 23, 1897న ఒడిశాలోని కటక్‌లో జన్మించారని భారతదేశంలోని బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ భారతీయ విప్లవకారుడు కాబట్టి ఆయనకు పరిచయం అవసరం లేదని భారతదేశం స్వాతంత్ర్యం దిశగా పయనించడంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ కీలక పాత్ర పోషించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన 'ఆజాద్ హింద్ ఫౌజ్' అనే సైన్యాన్ని స్థాపించాడు. భారతదేశంలోని గొప్ప స్వాతంత్ర్య సమరయోధులలో ఒకరిగా పరిగణించబడుతున్న ఆయన శక్తివంతమైన నినాదం నాకు రక్తం ఇవ్వండి, నేను మీకు స్వేచ్ఛ ఇస్తాను భారతీయులలో దేశభక్తిని ప్రేరేపిస్తుందని అదేవిధంగా నేటి బాలబాలికలకు విద్యార్థిని విద్యార్థులకు స్వతంత్ర సమరంలో పాల్గొన్న వారి జీవిత చరిత్ర వారు కష్టపడిన ఘట్టాలను ఆంగ్ల తో ఎదుర్కొన్న విజయాలను ప్రతి పాఠశాలలో వారానికి ఒకసారి ఆయన తెలియజేయాలని తద్వారా భారత దేశ గొప్పతనం విద్యార్థిని విద్యార్థులకు తెలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అబ్రహం, గండూరి రాంబాబు, చల్లా సత్యనారాయణ, రంగిశెట్టి శ్రీనివాసరావు, వేముల నవీన్ కుమార్, ఇన్‌స్టాల్ రాము, మాచర్ల శీను, బజాజ్ సాంబి రెడ్డి, ఎల్వీ రెడ్డి, శీలం నరసింహారెడ్డి, చలువాది వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ గారిపై బీజేపీ గుండాల వైఖరిని ఖండిస్తూ నిరసన తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా చైర్మన్ కనుబుద్ది దేవా



కెరటం న్యూస్ జనవరి 23 దుమ్ముగూడెం: రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రకు ప్రజల నుండి వచ్చిన స్పందన తట్టుకోలేక పోతున్నా బీజేపీ నాయకులు... రాహుల్ గాంధీ నీ అస్సాం సోనిత్ పూర్ జిల్లాలోని జోడో యాత్రలో బీజేపీ గుండాలు దాడికి ప్రయత్నించడాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా చైర్మన్ కనుబుద్ది దేవా తీవ్రంగా ఖండించారు. రాహుల్ గాంధీ పై భౌతిక దాడికి యత్నించడం దారుణమని, ఇది ప్రజా స్వామ్యమా లేక రాచరికమా అని మోడీని ప్రశ్నించారు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే బీజేపీ లక్ష్యం ఆరోపించారు రాజ్యాంగ బద్దంగా రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కుల ద్వారా యాత్ర చేస్తున్న రాహుల్ గాంధీ పై దాడులు చేయాలని చూడడం రాజ్యాంగ విరుద్ధం.రాహుల్ గాంధీ ప్రజల మనసును గెలుచుకున్నారనీ,భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ నని అన్నారు

బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాహుల్ పై దాడికి యత్నించిన బీజేపీ నాయకులను వెంటనే అరెస్ట్ చేసి చట్టరీత్య చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు

# పర్యావరణ అనుమతులు లేవని కోర్టు ఆదేశాలతో ఆగిన సీతమ్మసాగర్ ప్రాజెక్టు పనులకు

# భూ సేకరణ ఎలా చేపడుతారు

### అధికారులను ప్రశ్నించిన రైతులు



కెరటం న్యూస్ జనవరి 23 దుమ్ముగూడెం: పర్యావరణ అనుమతులు లేవని వెంటనే సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణ పనులు నిలిపివేయాలని కోర్టు ఆదేశించడంతో ప్రాజెక్టు పనులు నిలిచిపోగా ఆ ప్రాజెక్టుకు రెండో విడత భూసేకరణ పేరుతో గ్రామ సభ ఏర్పాటు చేసి భూములను ఎలా సేకరిస్తారని రైతులు అధికారులను ప్రశ్నించారు సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం రెండో విడత భూసేకరణ పేరుతో మంగళవారం పర్ణశాలలో రెవెన్యూ అధికారులు పీసా గ్రామసభ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా అధికారులు లక్ష్మీనరసింహారావుపేట రెవెన్యూ గ్రామంలో రెండో విడత భూసేకరణలు భూములు కోల్పోతున్న రైతులు వివరాలు తెలిపేందుకు సిద్ధమవుతున్న సందర్భంగా రైతులు అధికారులను నిలదీశారు భూ నిర్వాసితుల అధ్యక్షులు కొమరం దామోదర రావు ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ పర్యావరణ అనుమతులు లేకుండా, నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు పై కోర్టులు పనిని ఆపాలని ఆర్డర్ వేస్తే మీరు భూసేకరణపై మీటింగ్ ఎలా నిర్వహిస్తున్నారని, ప్రశ్నించారు ప్రభుత్వం ప్రజల అభిప్రాయం తెలుసుకోమను ఆదేశించడంతోనే గ్రామ సభ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలపగా ఈ చర్యలు ఇది కోర్టు ధిక్కారం" క్రిందికి రావచ్చు అని ప్రజలు అభిప్రాయపడ్డారు.దీనిపై మెమొరాండం యిస్తూ, 500సంవత్సారాల క్రితం నాటి ముత్యాలమ్మ దేవత విగ్రహం,, స్థలం (ఇప్పటికీ స్థానికులు చేత పూజలు అందుకుంటూ)కూడా భూసేకరణలో పోతుందని దీనికి కూడా నష్టపరిహారం చెల్లించాలని, దేవాలయం నిర్మాణానికి సంబంధించి సమగ్ర వివరాలు తెలుసుకొని అధికారులు,స్పందించి తగు ఏర్పాట్లు చేయాలని కోరారు.. ఈకార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ వాగె ఖాదర్ బాబు,,పీసా కమిటీ కార్యదర్శి వాగె రాజేశ్వరి, వార్డు సభ్యురాలు,పొడియం వెంకటరమణ పి.లలిత, తుష్టి కామరాజు,, పూనెం భూపతిరాజు, పాయం హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్‌కి రెండవ విడత భూసేకరణకి పిసా గ్రామ సభ

### భూమి కోల్పోతున్న రైతుల వివరాలు

### చదివి వినిపించిన అధికారులు



కెరటం న్యూస్ జనవరి 23 దుమ్ముగూడెం:సీతమ్మ సాగర్ బహుళార్ధ సాధక ప్రాజెక్టు నిర్మాణం కొరకు రెండవ విడత భూసేకరణ కోసం రెవెన్యూ అధికారులు పర్ణశాలలో మంగళవారం పీసా గ్రామసభ నిర్వహించారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జరిగిన ఈ గ్రామ సభలో చిన్న బండి రేవు గ్రామంలో 41-22 ఎకరములు లక్ష్మీనరసింహా రావు పేట గ్రామంలో 50-10 ఎకరములు భూ సేకరణ చేయుటకు సంబంధిత రైతు పేర్లను సర్వే నెంబర్లను కోల్పోతున్న భూమి విస్తీర్ణం ను గ్రామ సభలో రైతులకు చదివి వినిపించారు దుమ్ముగూడెం తాసిల్దార్ పి చంద్ర శేఖర్ భూసేకరణకు రైతులందరూ సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి ఈ గ్రామ సభకు అధ్యక్షత వహించగా. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తెల్లం సీతమ్మ కార్యదర్శులు, కమిటీ సభ్యులు గిర్దవర్లు ఆదినారాయణ, లక్ష్మయ్య , సర్వేయర్ సున్నం నర్సయ్య సీనియర్ సహాయకులు నర్సింహారరావు, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి త్రివేణి విద్యార్థుల ప్రాజెక్టులు ఎంపిక



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: గత వారం రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాల కు చెందిన విద్యార్థులు తయారుచేసిన రెండు ప్రాజెక్టులు ప్రథమ బహుమతిని గెలుచుకున్నాయి అలాగే ఒక ప్రాజెక్టు ద్వితీయ బహుమతిని గెలుచుకున్నది ప్రథమ బహుమతి గెలుపొందిన ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాయి. ప్రథమ బహుమతి పొందిన ప్రాజెక్టుల వివరాలు 9వ తరగతికి చెందిన వీక్షిత్ మరియు ధీరధులు వ్యవసాయాన్ని ఉపాయంశంగా ఎన్నుకొని జవాన్ రక్ష కిసాన్ మిత్ర అనే పేరుతో చేసిన ప్రాజెక్టు , 9వ తరగతి చెందిన డార్విన్ బాలాజీ మరియు కార్తికేయలు రవాణా మరియు సమాచార వినిమయం అనే అంశంలో లైఫ్ సేవర్ హెల్మెట్ అనే ప్రాజెక్టును చేశారు ఈ రెండు ప్రాజెక్టులు జిల్లా స్థాయిలో మొదటి బహుమతి గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాయి. ఆరోగ్యం ఉపాంశంగా ఎన్నుకొని మల్టిపుల్ డివైస్ ఫర్ పెరాలసిస్ పీపుల్ అనే ప్రాజెక్టని తయారు చేసి న అమన్ మరియు అఖిల్ రెడ్డి అనే 9వ తరగతి విద్యార్థులు ద్వితీయ బహుమతిని పొందారు. పై ప్రాజెక్టులన్నింటికీ రోశయ్య గైడ్ టీచరుగా వ్యవహ రించారు. బహుమతులు సాధించిన విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ జిల్లా సైన్స్ అధికారి శ్రీ జగదీష్ జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ ఈ వెంకటేశ్వర్లు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# నిండు మనస్సుతో "అక్షరాల తోవ"కు ఆర్థిక చేయూత

- సాహితీ కథల పుస్తక ముద్రణకు వైవి ఆర్థిక సహాయం
- తెలుగు రాష్ట్రాలలో సుప్రసిద్ధ సాహితీ సంస్థగా మన్ననలను అందుకుంటున్న "అక్షరాల తోవ"



**ఖమ్మం కల్చరల్, కెరటం న్యూస్:** తెలుగు రాష్ట్రాలలో సుప్రసిద్ధ సాహితీ సంస్థగా మన్ననలను అందుకుంటున్న "అక్షరాల తోవ" ఆరవ వార్షికోత్సవం సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కథలు, వారం వారం నిర్వహించిన కవితల పోటీలలో ఉత్తమంగా ఎంపికైన కథలు, కవితల పుస్తక ముద్రణకు ప్రముఖ సేవా తత్పరులు, ఉపాధ్యాయులు యలమద్ది వెంకటేశ్వర్లు(వై.వి) ఆర్థిక సాయం అందించారు. అడగగానే సహృదయంతో స్పందించి 15 వేల రూపాయలను చెక్కును మంగళవారం సాహితీ సంస్థ బాధ్యులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ళ ఉపేందర్ లకు అందించారు. ఈ సందర్భంగా "అక్షరాల తోవ" బాధ్యులు నామా పురుషోత్తం మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు వైవి దాతృత్వాన్ని అనేకసార్లు విన్నామని, నేడు మాకు చేసిన సహాయంతో స్వయంగా చూశామన్నారు. వారికి సాహిత్యం మీద ఉన్న అభిలాష, ప్రోత్సాహాన్ని తమ సంస్థ ఎన్నటికీ మర్చిపోదన్నారు. వారికి తమ సంస్థతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సాహితీవేత్తలు అందరి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం వై.వి మాట్లాడుతూ... తాను కథలు, కవితలు రాయలేనని, రాసేవాళ్లంటే ఎనలేని ఇష్టమని అన్నారు. 'అక్షరాల తోవ' చేస్తున్న సాహితీ సేవ గురించి తెలుసుకుని వారు అడగగానే నిండు మనసుతో ఆర్థిక సహాయం చేయాలనిపించి చేయూతని అందించగలిగినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ రావు, సయ్యద్ షఫీ, ఉరిమళ్ళ సునంద, పునాటి వెంకటేశ్వర్లు, హెచ్. నారాయణరావు, సోలా శ్రీనివాసరావు, ఉస్మాన్ అలీ, రమేష్, బ్రహ్మం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రండి... దీవించండి...!

- మంత్రి పొంగులేటి సోదరుని తనయుడి వివాహానికి రేవంత్ రెడ్డి దంపతులకు ఆహ్వానం
- కుటుంబ సమేతంగా ఇంటికి వెళ్లి శుభలేఖ అందజేత



**ఖమ్మం టౌన్, కెరటంన్యూస్:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోదరుడు, ఖమ్మంజిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద రెడ్డి తనయుడు లోహిత్ రెడ్డి వివాహానికి, రిసెప్షన్ కు తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి దంపతులను ఆహ్వానించారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు, పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీలక్ష్మి దంపతులు కుటుంబ సమేతంగా మంగళవారం సీఎం నివాసానికి వెళ్లి శుభలేఖను అందజేశారు. తప్పకుండా వివాహ వేడుకకు విచ్చేసి నూతన వధూవరులకు ఆశీర్వాదాన్ని అందజేయాలని సీఎం దంపతులను వారు కోరారు.

# అన్నదాతకు భరోసా..

- నోవా కంపెనీ వారి అటామిక్ పవర్ మిర్చి పైరును ఆశించే చీడపీడలకు సరైన నివారణ
- ఖమ్మం జిల్లా వైరాలో వ్యవసాయ క్షేత్ర పర్యటన సక్సెస్





61,62

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** అన్నదాతకు భరోసాగా మిరప పైరుకు అండగా ఎలాంటి వైరస్‌లు పంటను ఆశించకుండా నోవా కంపెనీ వారి అటామిక్ పవర్ పంటలను కాపాడుతోందని పలువురు మిర్చి రైతులు అభిప్రాయపడ్డారు. ఇటీవల కొన్నాళ్లనుండి మిరప పైరుపై దాడిచేస్తూ మర్చి చేతికందే దశలో వైరస్ దాడిచేసి రైతులను తీవ్రంగా నష్టపరిచిందనీ, అయినా నోవా కంపెనీ వారి అటామిక్ పవర్ రైతుల నేస్తంగా కొనియాడబడుతోందన్నారు. వివిధ పంటలను ఆశించే తెగుళ్లకు అటామిక్ పవర్ వజ్రాయుధంలా పనిచేస్తుంద న్నారు. వైరా మండలం దుద్దిపూడి గ్రామం లక్ష్మీనారా యణ వ్యవసాయ క్షేత్రంలో నోవా గ్రూపు వారి అటామి క్ పవర్ మహాక్షేత్ర ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగింది. అటామిక్ పవర్ వాడటం వల్ల మిరపలో బ్లాక్‌టిప్స్ ఎర్రనల్లి, అన్ని రకాల రసం పీల్చుపురుగులను సమర్థవంతంగా పనిచేసినది. ఈ కార్యక్రమానికి పలు గ్రామాల ప్రజలు మిరప వ్యవసా య క్షేత్రాన్ని తిలకించి ఇలాంటి వాతావరణం లో అటామిక్ పవర్ అనేది అవసరమని మంచిగా పని చేసిందని రైతులందరూ వాడుకోవచ్చని రైతులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నోవా గ్రూప్ ఆఫ్ కంపెనీ జోనల్ మేనేజర్ ప్రశాంత్ చౌదరి ఈ పరిస్థితుల్లో మిరపలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించి నారు. ఖమ్మం అసిస్టెంట్ ఏరియా మేనేజర్ శ్రీధర్, ఖమ్మం నోవా గ్రూప్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్ కుమార్, వైరా పట్టణ శ్రీ శ్రీనివాస ఆగ్రోస్ అధినేత కృష్ణ, కంపెనీ ప్రతినిధులు తావూరియ, నవీన్ కుమార్, సునీల్ కుమార్, గురుమూర్తి, రవికుమార్ పాల్గొన్నారు.

# తమ్మినేనిని పరామర్శించిన ఎంపీ వద్దిరాజు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** హైదరాబాద్ గచ్చిబౌలి లోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పరామర్శించారు. తమ్మినేని ఇటీవల అనారోగ్యానికి గురయ్యి ఏఐజీ ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే కాగా ఎంపీ రవిచంద్ర మంగళవారం రాత్రి ఏఐజీ ఆస్పత్రికి వెళ్ళి తమ్మినేని ని పరామర్శించి వైద్యులతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకున్నారు.

# పర్ణశాల పుణ్యక్షేత్రాన్ని సందర్శించిన సిజి డిసిసి గౌతమ్ సింగ్



**కెరటం న్యూస్ జనవరి 23దుమ్ముగూడెం:** ప్రముఖ పర్ణశాల పుణ్యక్షేత్రం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయం పర్ణశాలను మంగళవారం చత్తీస్గడ్ దంతెవాడా జిల్లా కాంగ్రెస్ చైర్మన్ వాందేశి సింగ్ గౌతమ్ కుటుంబసమేతంగా ఆలయా న్ని సందర్శించారు. ముందుగా ఆయన సతీసమేతంగా ఆల య గర్భాలయంలో గల స్వామి వారి ప్రత్యేక పూజలు పాల్గొ న్నారు. అనంతరం పంచవటి కుటీరం సుందర దృశ్యాలను, శ్రీరామచంద్రమూర్తి పూజించిన శివాలయ మును, సీతమ్మ వారి నార చీరల ప్రదేశాన్ని సందర్శించి క్షేత్ర విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు నరసాపురం గ్రామంలో గల చిన్న అరుణాచలం ఆలయాన్ని సందర్శించి ఆలయ అభివృద్ధికి ఎనిమిది వేల రూపాయల విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా చైర్మన్ కనుబుద్ది దేవా, కృష్ణారెడ్డి, పోలీస్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.